# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.09.08.2025.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారికి అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు రక్షాబంధన్ ప్రతీకగా రాఖీ కట్టి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ..... రాఖీ పండుగను పురస్కరించుకొని ఎన్.టి.ఆర్.జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్ అని, ఈ పండుగ ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజంతా ఆనందంగా ఉండాలని ఆకాక్షించారు.

ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి సరిత ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ... రక్షాబంధన్ తనకు ఎంతో ఇష్టమైన రోజు, తన సోదరుడు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు, అన్నదమ్ములు – అక్కచెల్లెళ్ల మధ్య బంధం ఎప్పుడు బలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. పరిపాలనా పరంగా ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని, ప్రజలకు టెక్నాలజీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు సేవలు చేస్తూ పోలీసింగ్ లో ఎన్.టి.ఆర్ జిల్లాను అంధ్రప్రదేశ్ కే కాకుండా దేశానికే రోల్ మోడల్ తీర్చిదిద్దుతున్నారు. ఇలాంటి సేవలను మరిన్ని ప్రజలకు చేస్తూ మహోన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

అనంతరం బ్రహ్మ కుమారీస్ సంస్థ నుండి వచ్చిన బ్రహ్మ కుమారీ పద్మజ గారు పోలీస్ కమీషనర్ గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసారు.

★ ★ ★